# ముకుందమాల 

**(సేకరణ :పి.యల్.నరసింహాచార్లు.(**

## ముకుందమాల ~ 1:

~~~~~కులశేఖర వందనము:

ఘుష్యతే యస్య నగరే ~ రంగయాత్రా దినే దినే ~

తమహం శిరసా వందే ~ రాజానం కులశేఖరం:

~~~ ప్రతి దినమూ శ్రీరంగయాత్రతో కలకల లాడుతున్న నగరములో ముకుంద సేవతో ప్రొద్దు గడుపుతూ ఉండే కులశేఖర మహారాజుకు శిరసా అభివాదాలు చేస్తూ ఉన్నాను.

~~~ శ్రీవల్లభేతి వరదేతి దయాపరేతి ~ భక్తప్రియేతి భవలుణ్ఠన కోవిదేతి ~

నాథేతి నాఘశయనేతి జగన్నివాసే ~ త్యాలాపనం ప్రతిపదం

కురుమే ముకుందః:

~~~ ముకుందా! శ్రీపతీ! వరదా! దయానిధీ! భక్తప్రియా! సంసార బాధలు పోగొట్టే మహా ప్రభూ! నాగ తల్పా! జగత్తునందు అంతటా నివసించేవాడా! అనే నీ దివ్య నామములే నా నోట నిత్యము వచ్చే విధముగా అనుగ్రహించు.

## ముకుందమాల ~ 2 & 3:

~~~ జయతు జయతు దేవో దేవకీ నందనోయం
~~~

జయతు జయతు కృష్ణో వృష్ణి వంశ ప్రదీపః

జయతు జయతు మేఘ శ్యామలః కోమలాంగః

జయతు జయతు పృథ్వీ భారనాశో ముముందః:,

~~~ ముకుంద! మూర్ధ్నా ప్రణిపత్య యాచే

భవంత మేకాంత మియంత మర్థం

అవిస్కృతి స్త్వచ్చరణారవిందే

భవే భవే మేస్తు భవత్ప్రసాదాత్:

~~~ దేవకీ పుత్రుడై అవతరించిన దేవదేవుడు జయించుగాక! తన అవతారముతో

యదువంశమునకు కీర్తి తెచ్చిన శ్రీకృష్ణుడు జయించుగాక!

నీలిమబ్బువంటి శరీరచ్చాయతో నిగనిగలాడు సుకుమారుడు జయించుగాక!

భూభారమును పోగొట్టే ముకుందుడు జయించుగాక!

~~~ ముకుందా! నీ దయవల్ల ప్రతి జన్మయందునూ నాకు నీ పాద పద్మముల యందు పరాకులేని భక్తి కలువునట్లు నన్ను కటాక్షించవలసిందని నిన్ను శిరసా

నమస్కరించిఈ వరము ఒక్కటే యాచిస్తున్నాను.

## ముకుందమాల ~~ 4 & 5:

~~~ నాహం వందే తవ చరణయోః ద్వంద్వ మద్వంద్వ హేతోః

కుంభీపాకం గురు మపి హరే! నారకం నాపనేతుమ్

రమ్యా రామా మృదుతనులతా నందనే నాపి రంతుమ్

భావే భావే హృదయ భవనే భావయేయం భవంతమ్:

~ నాసా ధర్మే న వసునిచయే నైవ కామోపభోగే

యద్య ద్భవ్యం భవతు భగవన్ పూర్వకర్మాను రూపమ్

ఏతత్ ప్రార్థ్యం మమ బహుమతం జన్మ జన్మాంతరేపి

త్వత్పాదాంభోరుహయుగ గతా నిశ్చలా భక్తి రస్తు:

~~~~ దేవా! ముకుందా! సుఖదుఃఖాలు, కలిమిలేములు, ఈలాటి ద్వంద్వాల సంభంధాన్ని పోగొట్టే నీ పాదాలకు నమస్కరించడం భరింపరాని నరకభాధను పోగొట్టవలసిందని కాదు, అప్సరలతో అందమైన నందనవనములో పొందుగా విహరించాలనీ కాదు. ప్రతి జన్మలోనూ, ప్రతి క్షణమూ నీ దివ్యలీలలను నెమరు వేసుకుంటూ పరిశుద్ధమైన నా మనస్సులో నిన్ను ఉంచుకుని అతిశయమైన ఆనందాన్ని పొందుతూ ఉండాలనే నీ పాదపద్మాలకు నమస్కరిస్తూ ఉంటాను. (మనస్సు అనేది కోవెల ~ అందలి దేవుడు ముకుందుడు).

భగవాన్! నాకు ధర్మంపై కోరికలేదు. సంపదపై ఆశలేదు. ఇంద్రియసుఖాలపై ఇచ్ఛ లేదు. పూర్వజన్మలో చేసిన కర్మల ననుసరించి జరిగేది జరగనీ! నేను విచారించను. నేను నిన్ను నిండు మనస్సుతో ప్రార్థించేది ఒక్కటే. జన్మ జన్మాంతరాలలో నిశ్చలమైన నీ పాదపద్మ భక్తి. అది అనుగ్రహించు చాలు.

## ముకుంద మాల ~ 6 & 7:

~~~~ దివి వా భువి వా మమాస్తు వాసో
నరకే వా నరకాంతక! ప్రకామమ్
అవధీరిత శారదారవిందౌ
చృణౌ తే మరణేపి చింతయామి:

~~ కృష్ణ! త్వదీయ పదపంకజ పంజరాంతః
అద్ యైవ మే విశతు మానస రాజహంసః
ప్రాణప్రయాణ సమయే కఫవాత పిత్తైః
కంఠావరోధన విధౌ స్మరణం కుతస్తే:

~~~ నరక సంహారా! నాకు భూలోక నివాసమే కానీ! స్వర్గ నివాసమే కానీ! నరకములో నివాసమే కానీ! విచారించను. శరత్కాల పద్మాలను మించిఅందగించే
~~~

నీ పాదాలను స్మరిస్తూ మరణిస్తే చాలు, అదే నాకు కావలసింది.

~~~ కృష్ణా! నా ప్రాణాలు ఈ బొందిలోనుంచీ ఎగిరి పోయే సమయములో కఫవాత

పైత్యాలు క్రమ్మి గొంతుకను బంధించి వేస్తే, నిన్ను స్మరించడం అసాధ్యం అవుతుంది గనుక, నా

మనస్సు అనే రాజహంస ఇప్పుడే నీ పాదపద్మాలనే

పంజరములో ప్రవేశించి నీ నామ సంకీర్తనము చేస్తూ తరించు గాక!

## <u>ముకుంద మాల ~ 8 & 9:</u>

~~ చింతయామి హరిమేవ సంతతం ~ మందమంద హసితాననాంబుజమ్~

నందగోప తనయం పరాత్పరం ~ నారదాది ముని బృంద వందితమ్:

~కరచరణ సరోజే కాంతిమన్నేత్ర మీనే ~ శ్రమముషి భుజ వీచి వ్యాకులే గాధ

మార్గే ~ హరి సరసి విగాహ్యాపీయ తేజోజలౌఘం~ భవమరుపరిఖిన్నః

ఖేద మద్యత్య జామి:

~ లేత నవ్వు వెలుగుతో అందాలు చిందే ముఖపద్మము కలవాడునూ, నందనందనుడై

పరాత్పరుని లీలలో ప్రవర్తించినవాడునూ, నారదాది మహామునుల మొక్కు అందుకునేవాడునూ

అయిన శ్రీహరిని ఎల్లప్పుడూ

నా మనస్సులో ధ్యానిస్తూ ఉంటాను.

~~ ఎడారి వంటి ఈ సంసారములో పడి బాధపడుతూ ఉన్న నాకు అదృష్టవశాత్తు ఒక దివ్య
సరస్సు కనిపించింది. ఆ సరస్సు లోతు ఇంతా అంతా

అని చెప్పడానికి సాధ్యము కాదు. చేతులూ, పాదాలూ దానిలో పద్మాలు; కన్నులు

చేపలు; భుజాలు తరంగాలు; దివ్యతేజస్సు జలం. ఈ లాంటి అధ్భుత సరస్సు

ఎవరో తెలుసునా? శ్రీహరి ~ ఆ పురుషోత్తమ సరస్సును ఆశ్రయించి ఆ దివ్య

తేజోజలమును త్రాగి నా సంసార దాహాన్ని పోగొట్టుకుంటాను.
~~~

## <u>ముకుందమాల ~ 10 & 11:</u>

~ సరసిజ నయనే సశంఖ చక్రే

మురభిది మా విరమ స్వచిత్త! రంతుమ్

సుఖతర మపరం న జాతు జానే

హరి చరణ స్మరణామృతేన తుల్యమ్

మాభీర్మందమనో! విచింత్య బహుదా యామీ శ్చిరం యాతనాః

నామీ నః ప్రభవంతి పాపరిపవ స్స్వామీ  నను శ్రీధరః

ఆలస్యం వ్యపనీయ భక్తిసులభం ధ్యాయస్వ నారాయణం

లోకస్య వ్యసనాపనోదనకరో దాసస్య కిం న క్షమః:

~~ ముకుంద పద ధ్యానం దివ్యమైన అమృతం. దానితో సమానమైనది, శాశ్వతమైన మోక్షసుఖము నిచ్చేదీ ఇంకొకటి లేదు. కనుక, మనసా! శంఖచక్ర పాణియై భక్తమందారుడైన ముకుందుని ధ్యానం విడిచి పెట్టకు.

~~ మందమతీ! యమునివల్ల ఏవేవో బాధలు అనుభవించవలసి వస్తుందని భయపడకు. ముకుందుడు నీ ప్రభువై ఉండగా ఆలసించక, భక్తికి వసుడైన శ్రీమన్నారాయణుని ధ్యానిస్తూ ఉండు సమస్తలోకాల చీకాకులు పోగొట్టే లోకేశ్వరుడు దాసుని దుఃఖం పోగొట్టడం ఏపాటి?

## <u>ముకుందమాల ~ 12 & 13:</u>

~~~~~భవ జలధి గతానాం ద్వంద్వ వాతాహతానాం

సుత దుహితృ కళత్ర త్రాణ భారార్ధితానాం

విషమ విషయతోయే మజ్జతా మప్లవానాం

భవతు శరణ మేకో విష్ణుపోతో నరాణాం:

~~ భవజలధి మగాధం దుస్తరం  నిస్తరేయం
~~~~~

కథ మహ మితి చేతో! మస్మగాః కాత రత్వం

సరసిజ దృశి దేవే తావకీ భక్తి రేకా

నరకభిది నిషణ్ణా తారయిష్య త్యవశ్యం:

~~ ఇంద్రియ జలాలతో అగాధమైన సంసారసముద్రములో పడి కష్టసుఖాలతో కొట్టాడుతూ, భార్యలనూ, సంతానాన్నీ కపాడడమే తలకు మించిన బరువుగా నలిగిపోతూ, ఊపిరాడక దిక్కుతోచక గట్టెక్కడానికి శక్తిలేని నరులకు ముకుందు డొక్కడే దివ్యమైన పడవ!

~~ మనసా! అగాధమైనదీ, దాట శక్యముకానిదీ అయిన ఈ సంసార సముద్రాన్ని ఎలా దాటడం అని భయపడకు! పుండరీకాక్షుడైన ముకుందునిపై అచంచలమైన భక్తి ఉంటే అదే నిన్ను సురక్షితంగా గట్టెక్కిస్తుంది. (హరి భక్తి వలన సంసార సముద్రమును దాటవచ్చు అని భావం).

## <u>ముకుందమాల ~ 14 & 15:</u>

~~~~తృష్ణతోయే మదన పవనోద్ధూత మోహోర్మిమాలే

దారావర్తే తనయ సహజగ్రాహ సంఘాకులే చ

సంసారాఖ్యే మహతి జలధౌ మజ్జతాం నస్త్రిధామన్

పాదంభోజే వరద! భవతో భక్తినావం ప్రయచ్ఛ:

~ మద్రాక్షం క్షీణపుణ్యాన్, క్షణమపి భవతో భక్తిహీనాన్ పదాబ్జే

మాశ్రౌషం శ్రావ్యబంధం తవ చరిత మపాస్యాన్యదాఖ్యాన జాతమ్

మాస్మార్షం మాధవ! త్వామపి భువనపతే! చేతసాపహ్నువానాన్

మాభూవం త్వత్ సపర్యవ్యతికరరహితో జన్మ జన్మాంతరేపి:

~~ ముకుందా! అంతులేని కోరికలే నీరుగా, మన్మధుడు పెనుగాలియై రేపుతూన్న మోహతరంగాలతో హోరెత్తుతూ భార్యారూపమైన సుడితో,/కొడుకులనే మొసళ్ళతో
~~~~

భయంకరమైన సంసార సముద్రములో మునిగి దరిగా లేని మాకు
నీ పద సరోజ భక్తిని ప్రసాదించు దేవా! అది నావయై మమ్మల్ని గట్టుకు
చేరుస్తుంది.

~~ మాధవా! నీ పాదపద్మాలపై భక్తిలేని దౌర్భాగ్యులను క్షణకాలమైనా చూడను.
శ్రవణానందకరమైన నీ చరిత్రనుకాక ఇంకే కథనూ వినను. జగదీదీశ్వరుడైన నిన్ను
కీర్తింపనివారిని మనసా ఒక్కమారైనా స్మరింపను. నీ సేవకు నోచుకోని జన్మ నా
కెప్పుడూ వద్దు.

## ముకుంద మాల ~ 16 & 17:

~~ జిహ్వే! కీర్తయ కేశవం, మురరిపుం చేతో! భజ శ్రీధరం
పాణిద్వంద! సమర్చయాచ్యుత కథాః శ్రోత్రద్వయ! త్వం శృణు!
కృష్ణం లోకయ లోచనద్వయ! హరే ర్గచ్ఛాంఘ్రి యుగ్మాలయం
జిఘ్ర ఘ్రాణ! ముకుంద పాద తులసీం, మూర్ధన్! నమాధోక్షజమ్:

~~~ ఓ నాలుకా! కేశవుని కీర్తించు. మనసా! మురారిని భజించు చేతులారా!
శ్రీపతిని పూజించండి. వీనులారా! విష్ణు కథలే వినండి. కన్నులారా! శ్రీకృష్ణునే
చూడండి. పాదములారా! ముకుందుని ఆలయానికే వెళ్ళండి. నాసికా! శ్రీహరి
పాదాలపై వ్రాలిన తులసీదళములనే ఆఘ్రాణించు. శిరసా! పుండరీకాక్షునకే నమస్కరించు.

## ముకుందమాల ~ 17:

హేలోకా శృణుత ప్రసూతి మరణ వ్యాధే శ్చికిచ్ఛా మిమాం
యోగజ్ఞాస్సముదా హరంతి మునయో యాం యాజ్ఞవల్క్యాదయః
అంతర్జ్యోతి రమేయ మేక మమృతం కృష్ణాఖ్య మాపీయతాం
తత్పీతం పరమౌషధం వితనుతే నిర్వాణ మాత్యంతికమ్:

~~~ మానవులారా! జనన మరణ వ్యాధిని పోగొట్టే గొప్ప మందు ~ పరమ

యోగులు, యాజ్ఞ వల్క్యుడు మొదలైన మహామునులు చెప్పినది ~ చెబుతున్నాను. వినండి. ఆ మందు ప్రతిప్రాణికి ఆత్మయై వెలుగుతూ ఉంటుంది.

అటువంటిది ఇటువంటిది అని చెప్పడానికి సాధ్యము కానిది. అమృతమంటే అదే. ఆ మందు

పేరు ముకుందుడు. ఆ పరమౌషధాన్ని సేవిస్తే తిరిగి పుట్టడ మనేది ఉండదు. శాశ్వతమైన మోక్ష పదం లభిస్తుంది.

## ముకుందమాల ~ 18 & 19:

~~~హే మర్త్యాః! పరమం హితం శృణుత వో వక్ష్యామి సంక్షేపతః

సంసారార్ణవ మాపదూర్మి బహుళం సమ్యక్ ప్రవిశ్య స్థితాః

నానాజ్ఞాన మపాస్య చేతసి నమో నారాయణాయేత్యముం

మంత్రం సప్రణవం ప్రణామసహితం ప్రావర్త ధ్వం ముహుః

~పృథ్వీ రేణు, రణుః పయాంసి కణికాః, ఫల్గు స్ఫులింగో లఘుః

తేజో, నిశ్వసనం మరుత్ తనుతరం రంధ్రం సుసూక్ష్మం నభః

క్షుద్రా రుద్ర పితామహ ప్రభృతయః కీటాస్సమస్తా స్సురాః

దృష్టేవ్యత్ర స తావకో విజయతే భూమావధూతావధిః

~~~ఆపదలు అంతులేని తరంగాలై సుడులు తిప్పుతూన్న సంసారసముద్రములో మునిగి

బాధపడుతూ విచారించకండి.

మానవులారా! ఈ బాధలోనుంచీ పైకివచ్చే ఉపయమును చెప్తానువినండి.

యజ్ఞాలూ, యాగాలు, జపాలు, తపాలూ, కథలూ, కలాపాలు ఏమీ వద్దు.

"ఓం నమో నారాయణాయ" అనే ఈ దివ్యమంత్రాన్ని చిత్తశుద్ధితో, ప్రగాఢ

హరిభక్తితో మననం చేస్తూ ఉండండి. అదే మీకు చెయ్యవలసే మేలు తప్పక

చేస్తుంది.

~~~ ముకుందా! నీ ముందు మా విశాలమైన భూమి చిటికెడు ధూళి. అంతు

లేని సముద్రాలు నీటి చుక్కలు. దివ్యజ్యోతియైన అగ్ని ఒక చిన్న రవ్వ. మహా
~~~

బలుడైన వాయువు నీ నిట్టూర్పు. ఆకాశం నీ అరచేతిలో ఇమిడిపోతుంది.
రుద్రుడూ, బ్రహ్మ మొదలైన పెద్దలు సామాన్యులు. మిగిలిన దేవతలు
పురుగులు. అనంతమూ, అద్భుతమూ అయిన నీ దివ్యతేజోరూపము
అంతకు మించినదై విజయమూర్తియై ఒప్పుతూన్నది కదా!

## ముకుందమాల ~ 20 & 21:

~~~ బద్ధేనాంజలినా నతేన శిరసా గాత్రై స్సరోమోద్గమైః
కంఠేన స్వరగద్గదేన నయనే నోద్గీర్ణ బాష్పాంబునా
నిత్యం త్వచ్చరణారవింద యుగళ ధ్యానామృతా స్వాదినాం
అస్మాకం సరసీరుహాక్ష! సతతం సంపద్యతాం జీవితమ్:
~హే గోపాలక! హే కృపాజలనిధే! హే సింధు కన్యాపతే!
హే కంసాంతక! హే గజేంద్రకరుణాపారీణ! హే మాధవ!
హే రామానుజ! హే జగత్రయగురో! హే పుండరీకాక్ష! మాం
హే గోపీజననాథ! పాలయ పరం జానామి న త్వాం వినా:

~~ పద్మాక్షా! చేతులు జోడించి శిరస్సు వంచి, శరీరము పులకరించి గద్గద
స్వరము, అరమోడ్పు కనుల నుండి ముత్యాల లాగా ఆనంద భాష్పాలు
రాల్చుతూ నిత్యమూ నీ పాదపద్మ ధ్యానముతో దివ్యానందామృతం
గ్రోలుతున్న మా జీవితం సార్థకమవుగాక!

~~గోపాలా! కృపాసముద్రా! క్షీరాబ్ధి కన్యాపతీ! కంసారీ! గజేంద్ర రక్షకా! మాధవా! బలరామసోదరా!
జగత్రయగురూ! పుండరీకాక్షా! గోపికా మనోహరా! నన్ను పాలించు నీవు తప్ప మరి నాకు రక్షకులు
లేరు
~~~

## ముకుందమాల ~ 22 & 23:

~~ భక్తాపాయ భుజంగ గారుణమణిః త్రైలోక్య రక్షామణిః,
గోపీలోచన చాతకాంబుద మణి సౌందర్య ముద్రామణిః,
యః కాంతామణి రుక్మిణీ ఘనకుచద్వంద్వైక భూషామణిః,
శ్రేయో దేవ శేఖామణిర్దిశతునో గోపాల చూడామణిః.

~~~~శత్రుచ్ఛేదైకమంత్రం సకలముపనిషద్వాక్య సంపూజ్య మంత్రం
సంసారోత్తార మంత్రం సముపచిత తమస్సంగ నిర్యాణ మంత్రం
సర్వైశ్వర్యైక మంత్రం వ్యసన భుజగ సందష్ట సంత్రాణ మంత్రం
జిహ్వే! శ్రీకృష్ణ మంత్రం జప జప సతతం జన్మ సాఫల్య మంత్రం.

~~~పాములను గరుత్మంతుడు చెదరగొట్టినట్లు భక్తుల ఆపదలను పోగొట్టువాడు, ముల్లోకములకు ఏకైక రక్షకుడు, గోపికల చక్కని కన్నులనే
చాతక పక్షులకు చిక్కని నీటి మబ్బైనవాడు, రుక్మిణీదేవి వక్షమునకు
అలంకారమైన వాడు ~ దేవతలలో శిరోమణి గోపాల చూడామణి మాకు
మేలు కలిగించుగాక.

~~~ నాలుకా! శత్రువులను చీల్చిచెండాడేది, ఉపనిషత్తుల స్తోత్రాలకు
స్థానమైనది, సంసారమునుంచీ ఉద్ధరించేది, అజ్ఞానమనే అంధకారాన్ని
పోగొట్టేది, సమస్థ ఐశ్వర్యముల నిచ్చేది, పాముల్లాగా బాధించే దుఃఖాలను
తొలగించేది, జన్మను ధన్యము చేసేదినీ అయిన "శ్రీకృష్ణా" అనే మంత్రాన్ని
మాటి మాటికీ జపించు!

## ముకుందమాల ~ 24 & 25:

~~~~వ్యామోహ ప్రశ మౌషధం, మునిమనో వృత్తి ప్తవృత్త ఔషధం,
దైత్యేంద్రార్తికరౌషధం, త్రిభువనీ సంజీవనై కౌషధమ్,

భక్తాత్యంత హితౌషధం, భవభయ ప్రధ్వంసనైకౌషధం,

శ్రేయః ప్రాప్తికరౌషధం పిబ మన శ్రీ కృష్ణ దివ్యౌషధం:

~~అమ్నాయాభ్యసనా న్యరణ్యరుదితం వేదవ్రతా న్యన్ వహం

మేద శ్చేదఫలాని పూర్తవిధయ సర్వే హుతం భస్మని

తీర్థానా మవగాహనాని చ గజ స్నానం, వినా యత్పద

ద్వంద్వాంభోరుహ సంస్మృతీర్విజయతే దేవ స్స నారాయణః:

~~ మనసా! అజ్ఞానమును రూపుమాపేది, మునుల మనస్సులను శుద్ధిచేసేది రాక్షసులను బాధించేది, సంసార భయములను పోగొట్టేది, ముక్తి నిచ్చే దిన్నీ అయిన "శ్రీ కృష్ణా" అనే దివ్యౌషధమును సేవించు.

~~ ముకుంద పాదపద్మ ధ్యానం చెయ్యక వేదాలు వల్లించడం అరణ్యరోదనం. వేదాలు చెప్పిన వ్రతాలు చెయ్యడం మతిమాలిన పని. యజ్ఞయాగాలు ఎన్ని చేసినా బూడిదలో నెయ్యి పోయడమే. తీర్థస్నానాలు ఏనుగు స్నానం వంటివే అవుతాయి ~ కనుక, శ్రీమన్నారాయణ పద ధ్యానముచేసి ముక్తిని సంపాదించు. (ఏనుగు తృప్తిగా స్నానంచేసి గట్టుక రాగానే తొండముతో మన్ను తీసి పైన చల్లుకుంటుంది. స్నానం చేసిన ఫలం లేదు ~ అలాగే నారాయణ పరధ్యానం లేని తీర్థస్నానం వ్యర్థం అని భావం).

## <u>ముకుందమాల ~ 26 & 27:</u>

~~~ శ్రీమన్ నామ ప్రోచ్య నారాయణాఖ్యం

కే న ప్రాపుర్వాంచితం పాపినోపి

హా! నః పూర్వం వాక్ ప్రవృత్తా న తస్మిన్

తేన ప్రాప్తం గర్భవాసాది దుఃఖమ్:

~ మజ్జన్మనః ఫలమిదం మధు కైటభారే!

మత్ ప్రార్థనీయ మదనుగ్రహ ఏష ఏవ
~~~

త్వద్భృత్య భ్రృత్య పతిచారిక భృత్య భృత్య

భృత్యస్య భృత్య ఇతి మాం స్మర! లోకనాథ:

~~~~ఏలాటి పాపాలు చేసిన వారున్నూ శ్రీమన్నారాయణుని నామస్మరణచేస్తూ ఉంటే వారి పాపాలు పటాపంచలవుతాయి. కోరికలు నెరవేరుతాయి. నారాయణ స్మరణ పూర్వ జన్మలో చెయ్యనివారే మళ్ళీ మళ్ళీ తల్లి కడుపున పుట్టి సంసార బాధను అనుభవిస్తారు.

~~ మధుసూధనా! లోకేశ్వరా? నేను నీ దాసానుదాసుడను అని నన్ను అనుగ్రహించు. అదే నా కోరిక. అలాగు నీవు నన్ను కటాక్షిస్తే నా జన్మ

సఫలమవుతుంది.

## ముకుందమాల ~ 28 & 29:

~~~~ నాథే నః పురుషోత్తమే, త్రిజగతా మేకాధిపే చేతసా

సేవ్యే స్వస్య పదస్య దాతరి సురే నారాయణే తిష్టతి

యం కంచిత్ పురుషాధమం కతిపయ గ్రామేశ మల్పార్థం

సేవాయై మృగయా మహే నర మహో! మూకా వరకా వయమ్:

~~ మదన! పరిహర స్థితిం మదీయే

మనసి, ముకుంద పదారనింద దామ్ని

హరనయన కృశానునా కృశోసి

స్మరసి న చక్ర పరాక్రమం మురారే:

~~~~ పురుషోత్తముడు, ముల్లోకములకు ప్రభువు, నమ్మి సేవిస్తే ఆప్యాయతతో తన దగ్గరకు చేర్చుకునేవాడు అయిన ముకుందుడు భక్తి సులభుడై ఉండగా, ఏవో రెండు మూడు గ్రామాలకు అధికారి, అల్పఫలం ఇచ్చేవాడున్నూ అయిన
~~~~

నరాధముణ్ణి సేవించడానికి తిరుగుతున్నాము. ఆహా! చిల్లి గవ్వలవంటి

జాలిపడదగిన వారము కదా మనము!

~~~ మన్మథా! ముకుంద పదపద్మాలకు నివాసమైన నా మనస్సులో ప్రవేశించకు.

జాగ్రత్త! శివుని కంటి మంటకే నిలువలేక బక్క చిక్కిన వాడవు. మురారి చక్ర

పరాక్రమము ముందు ఏమైపోతావో! ఆలోచించుకో!

## ముకుందమాల ~ 30 &31:

~~ తత్వం బ్రువాణాని పరం పరస్మాత్ ~ మధుక్షరంతీవ సతాం ఫలాని

ప్రావర్తయ పాజ్జలిరస్మి జిహ్వే ~ నామాని నారాయణ గోచరాణి:

~~~~ఇదం శరీరం పరిణామ పేశలం ~ పతత్యవశ్యం శ్లథసంధి జర్ఝరమ్

కి మౌషధైః క్లిశ్యసి మూఢ దుర్మతే ~ నిరామయం కృష్ణ రసయనం పిబ:

~~~ నాలుకా! అన్నీ ఆలోచించి తత్వం చెబుతున్నాను విను! అన్నిటినీ మించిన

సత్యమిది. నారాయణ నామ అక్షరాలు సాటిలేని మధు బిందువులను ధారగా

స్రవిస్తూ ఉంటాయి. వాటికోసం దోసిలి పట్టినవాడను. ఇంతకన్నా కావలసిందేముంది?

~~~ దుర్బుద్ధీ! ఈ శరీరం క్రమక్రమంగా జవసత్త్వాలు తగ్గి సంధి బంధాలు తెగి

హటాత్తుగా ఎప్పుడో రాలిపోతుంది. సామాన్యములైన మందులతో ఎందుకు బాధ

పడతావు? శ్రీ కృష్ణ నామ సంకీర్తనం అనే దివ్య రసాయనం త్రాగు. అన్ని రోగాలు

నయమవుతాయి.

## ముకుందమాల ~ 32 & 33:

~~~~ దారా వారా కర వర సుతా తే, తనూజో విరించిః;

స్తోతా వేద స్తవ, సురగణో భృత్య వర్గః, ప్రసాదః,

ముక్తి, ర్మాయా జగ దవికలం, తావకీ దేవకీ తే
~~~~

మాతా, మిత్రం బలరిపుసుత, స్త్వయ్యతోన్యం న జానే:

~~~ కృష్ణో రక్షతు నో జగత్త్రయగురుః, కృష్ణం నమస్యామ్యహం

కృష్ణే నామర శత్రవో వినిహతాః, కృష్ణాయ తస్మై నమః,

కృష్ణా దేవ సముథ్థితం జగదిదం, కృష్ణస్య దాసోస్మ్యహం,

కృష్ణే తిష్టతి విశ్వమేత దఖిలం, హే కృష్ణ! సంరక్షమామ్::

~~దేవా! నీ భార్య క్షీరవారాశి కూతురు. బ్రహ్మ నీ కొడుకు. వేదం స్తోత్రం చేసేది.

దేవతలు సేవకులు. నీ అనుగ్రహం ముక్తి. ఈ జగమంతా నీ మాయతో నిండిఉన్నదే. నీ తల్లి దేవకి. నీ మిత్రుడు అర్జునుడు. ఇంత మాత్రమే నాకుతెలుసు.

నీ గురించి ఇంతకన్నా మరేమీ నే నెరుగను.

~~ ముల్లోకాలకూ గురువైన కృష్ణుడు మమ్ము రక్షించుగాక! నిత్యమూ కృష్ణునే

నమస్కరిస్తాను. కృష్ణునిచే రాక్షసులందరూ నిహతులయ్యారు. కృష్ణుని కొరకు

మొక్కు చెల్లిస్తున్నాను. కృష్ణుని వల్లనే ఈ జగమంతా ఆవిర్భవిస్తూంది.

నేను కృష్ణునకు దాసుడను. చరచరాత్మకమైన సృష్టి అంతా కృష్ణుని యందే

ఆధారపడి ఉంటుంది. కృష్ణా! నన్ను కాపాడు.

## <u>ముకుందమాల ~ 34 & 35:</u>

~~~ తత్వం ప్రసీద భగవన్! కురు మయ్యనాథే

విష్ణో! కృపాం పరమకారుణికః కిలత్వం

సంసార సాగరనిమగ్న మనంతదీనం

ఉధ్ధర్తు మర్హసి హరే! పురుషోత్తమోసి::

~~ నమామి నారాయణ పాద పంకజం

కరోమి నారాయణ పూజనం సదా

వదామి నారాయణ నామ నిర్మలం

స్మరామి నారయణ తత్వ్వ మవ్యయమ్::

~~~~~భగవాన్! కృష్ణా! నీవు దయానిధివి. అనాథుడనైన నన్ను దయతోచూడడం ధర్మం కదా! హరీ! నీవు పురుషోత్తముడవు కనుక సంసార సముద్రములో మునిగి దిక్కు తోచక దిక్కులు చూస్తున్న దీనుణ్ణి నన్ను

ఉద్ధరించు ప్రభూ!

~~~~ నారాయణుని పాద పద్మములకు మొక్కు చున్నాను. నిత్యమూ నారాయణుని పూజ చేస్తున్నాను. పరమ పావనమైన నారాయణ నామమునే

జపిస్తున్నాను. నారాయణ తత్వమునే స్మరిస్తున్నాను.

# ముకుందమాల ~ 36:

**** శ్రీనాథ నారాయణ వాసుదేవ! శ్రీకృష్ణ భక్తప్రియ చక్రపాణే!

శ్రీ పద్మనాభాచ్యుత కైటభారే ! శ్రీరామ పద్మాక్ష హరే మురారే:::

***** శ్రీపతీ! నారాయణా! వాసుదేవా! కృష్ణా! భక్తప్రియా! చక్రపాణీ!

పద్మనాభా! అచ్చ్యుతా! కైటభారీ! రామా! పద్మాక్షా! హరీ! మురారీ!

# ముకుందమాల ~ 37 & 38:

~~ శ్రీ నాథ! నారాయణ! వాసుదేవ! శ్రీకృష్ణ! భక్తప్రియ! చక్రపాణే !

శ్రీ పద్మనాభాచ్యుత! కైటభారే! శ్రీ రామ! పద్మాక్ష! హరే! మురారే!

అనంత! వైకుంఠ! ముకుంద! కృష్ణ! గోవింద! దామోదర! మాధవేతి!

వక్తుం సమర్థోపి న వక్తి కశ్చిత్~ అహో! జననాం వ్యసనాభి ముఖ్యం:::

~~~~ధ్యాయంతి యే విష్ణు మనంత మవ్యయం

హృత్పద్మ మధ్యే సతతం వ్యవస్థితం

సమాహితానాం సతతా భయ ప్రదం

తే యాంతి దిద్ధిం పరమాంశ్చ వైష్ణవీం:::
~~~~

~~~ శ్రీపతీ! నారాయణా! వాసుదేవా! కృష్ణా! భక్తప్రియా! చక్రపాణీ! పద్మనాభా!

అచ్చ్యుతా! కైటభారీ! రామా! పద్మాక్షా! హరీ! మురారీ!

అనంతా! వైకుంఠా! ముకుందా! కృష్ణా! గోవిందా! దామోదరా! మాధవా!

అని ముకుందుని నామాలు చెప్పడానికి సామర్థ్యముండి కూడా మానవు

డెవడూ చెప్పడేమి? ఈ మానవుల మతిమాలిన పని ఏమని చెప్పాలి?

అనంతుడూ ~ అవ్యయుడూ ~ అన్ని జీవులకు హృదయాకాశములో

ఉండేవాడున్నూ, నమ్మి సేవించేవారి సంసార బాధలు పోగొట్టేవాడున్నూ

అయిన విష్ణువును ధ్యానించే బుద్ధిమంతులు విష్ణు సాయుజ్యమును

పొందుతారు.

## ముకుందమాల ~ 39 & 40 & 41:::

~~~ క్షీరసాగర తరంగ శీకరాసార తారకిత చారుమూర్తయే

భోగిభోగ శయనీయశాయినే మాధవాయ మధువిద్విషే నమః

~~యస్య ప్రియౌ శృతిధరౌ కవి లోక వీరౌ

మిత్రే ద్విజన్మ వర పద్మ శరావభూతామ్

తేనాంబుజాక్ష చరణాంబుజ షట్పదేన

రాజ్ఞా కృతా కృతి రియం కుల శేఖరేణ:::

~~~~ కుంభే పునర్వసౌ జాతం ~ కేరళస్య చోళపట్టణే ~

కౌస్తుభాంశం ధరాధీశం ~ కులశేఖర మాశ్రయే:::

~~~పాలకడలి అలల తుంపురుల చుక్కలతో చక్కనైన నెమ్మేను కలవాడై

శేషశయ్యపై పవ్వళించే మధుసూధనునకు ~ మాధవునకు నమస్కారము.

సమృద్ధిగా చదువుకున్నవారు, కవి సింహులున్నూ అయిన ద్విజన్మవరుడు,

పద్మశరుడు ప్రియమిత్రులుగా కలవాడున్నూ, ముకుంద చరణారవింద మధుపమూ అయిన కులశేఖర మహారాజు ఈ ముకుందమాలను

రచించాడు.  కేరళకు చెందిన చోళపట్టణములో పునర్వసు నక్షత్రమున

కుంభ లగ్నమందు పుట్టిన పుణ్యాత్ముడు, కౌస్తుభాంశతో అవతరించిన భక్త

కవిరాజు కులశేఖర మహారాజును ప్రశంసితున్నాను.

~~~ దీనితో ముకుందమాలా స్తోత్ర వివరణ సమాప్తము:::


~~~